తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

సోమవారం

08 సెప్టెంబర్ 2025

పేజీలు : 10




Follow :



# పరులై... మద్యం

**విచ్చల విడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా**

**అధిక లాభాలే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్న వైన్స్ యాజమాన్యం**

**నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు**

**బార్లను తలపిస్తున్న పర్మిట్ రూముల ఏర్పాట్లు**

**పట్టించుకోని ఎక్సైజ్ శాఖా అధికారులు**

**కౌడిపల్లి సెప్టెంబర్ 07,(జనంసాక్షి)**

విచ్చల విడిగా బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములు ఏర్పాటు చేసి బార్లను తలపించేలా పర్మిట్ రూములు నిర్వహిస్తున్నా సంభందిత ఎక్సైజ్ శాఖా అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం గమనార్హంగా మారింది.

అధిక లాభాలే లక్ష్యంగా భావించి బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్న వైన్స్ యాజమాన్యం. ఇంత జరుగుతున్నా తమకు ఏమి తెలియనట్టుగా విదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది. వివరాల్లోకి వెళితే కౌడిపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహిస్తున్న బెల్టు షాపులకు ఇష్టానుసారంగా మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. అట్టి బెల్టు షాపుల నిర్వహకులు మాత్రం యధేచ్చగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మండల కేంద్రంలోనీ వైన్స్ షాపు వద్ద నిబంధనలకు విరుద్ధంగా పర్మిట్ రూములను పెద్ద పెద్ద రేకులతో షెడ్డు లను నిర్మించి అందులో బెంచీలను, బల్లలను వేసి యదేచ్ఛగా సిట్టింగులను నడిపిస్తున్నారు.

వైన్ షాపుల నిర్ణీత కొలతల ప్రకారం ఒక చిన్న గదిలో మాత్రమే పర్మిట్ రూంలో నిర్వహించాల్సి ఉంటుంది. ఇందులో ఎలాంటి బెంచీలు గాని బల్లలు గాని వేయకుండా నిర్వహించాలి. గ్లాసులు మందు సీసాలు పెట్టుకునేందుకు మాత్రమే వాల్ చెక్కలను వేయాలి. కానీ వైన్స్ షాపు యజమానులు పెద్దపెద్ద షెడ్డులను ఏర్పాటు చేసి సిట్టింగ్ లను నిర్వహిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులకు నెలనెలా మామూలు ముట్టచేపుతూ బార్లను తలపించేలా పర్మిట్ రూములను నిర్వహిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. వైన్స్ షాపుల వద్ద ఏర్పాటు చేస్తున్న వసతులు బార్లలో కూడా ఉండడం లేదన్న చర్చ మండల వ్యాప్తంగా సాగుతోంది. బార్లను మైపరిపించేలా వైన్స్ షాపులు ఉండటం ఏంటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్ వద్ద పర్మిట్ రూమ్ లో కాకుండా మరీ యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్నా పోలీసు, ఆప్కారి శాఖ అధికారులు పట్టించుకోకపోవడం లేదని పలువురు వాపోతున్నారు.

వైన్స్ నిర్వాహకులు మాత్రం అంతా తామే చూసుకుంటామని సంబంధిత అధికారులకు తెలిపీ విచ్చలవిడిగా వ్యవ హరిస్తున్నారు. వైన్స్ షాప్ వద్ద ఏర్పాటు చేసిన పర్మిట్ రూములలో సకల వసతులు ఉండేలా వైన్స్ యజమానులు దృష్టి పెడుతున్నారు. ఇదిలా ఉండగా మద్యం షాపు గ్రామానికి దగ్గర్లో ఉండడం అదికూడా రోడ్డుకు పక్కనే ఉండటంవలన మహిళా పాదచారులకు అటు వైపు వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్తితి నెలకొంటుంది. ఇదంతా సంబంధిత అధికారులకు తెలిసినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తూ చోధ్యం చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకోనీ చర్యలు తీసుకోవాలని పలువరు కోరుతున్నారు.

# కరాటేతో క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్

**సక్సెస్ శోటోకాన్ కరాటే 11వ రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్ పోటీలు ప్రారంభించిన నీలం మధు**



**పటాన్చెరువు సెప్టెంబర్ 7 (జనం సాక్షి)**

స్వీయ క్రమశిక్షణ, సెల్ఫ్ డిఫెన్స్ కు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజక వర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ మోకీల పరిధిలోని పిఆర్ఆర్ గార్డెన్స్ లో ముఖ్య నిర్వాహకుడు టీ కుమార్, స్పాన్సర్ మన్నె వెంకటేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ స్టేట్ లెవెల్ సక్సెస్ శోటోకాన్ కరాటే చాంపియన్ షిప్-2025 పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం ఉపయోగపడే కరాటే విద్య వ్యాయామంగాను పనికొస్తుందన్నారు. మహిళలు తమ ఆత్మరక్షణ కోసం కరాటే ను నేర్చు కోవాలని ఆయన సూచించారు.

కరాటే శిక్షణ అందిస్తూ మరియు ఎంతోమంది కరాటే సాధకులకు పోటీలు నిర్వహిస్తున్న సక్సెస్ షోటోకన్ కరాటే నిర్వాహకులు కుమార్, స్పాన్సర్ వెంకటేష్ గార్లను ఆయన అభినందించారు. రానున్న కాలంలో కరాటే సాధకులకు తన సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ ఎంపికలో.. నిబంధనలు గాలికి

**తమ అనుకూలమైన వారికి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ?**

**మల్దకల్ సెప్టెంబర్ 7 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు ఏర్పాటు అయిన సెలక్షన్ కమిటీ నిబంధనలను ఉల్లంఘించినట్లు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికకు జిల్లాను యూనిట్‌గా తీసుకోవాలి,కానీ జిల్లా స్థాయి ఉత్త మ ఉపాధ్యాయునిగా ఎంపిక చేయాలంటే కనీసం 15 సంవత్సరాల సీనియారిటీ ఉండాలి,కానీ జూనియర్లను ఎంపిక చేసి మండల స్థాయి ఎంఈఓ లు సూచి ంచిన ఉపాధ్యాయులు పేర్లని ఎంపిక చేసినట్లు తెలుస్తుంది. ఎంఈఓలు సీనియారిటీ పాటించ ˇకుండగా తమ అనుకూ లంగా ఉన్నవారిని ఎంపిక చేసి జాబితాను రూపొందిం చారని పలు ఉపాధ్యాయులు విమర్శిస్తున్నారు. అదేవిధంగా వారు పనిచేసిన విధానాన్ని పరిగణలోకి తీసుకోవాలి. అలా కాకుండా ఎంఈఓలు, సెలక్షన్ కమిటీ వారు కూర్చుని మండలానికి ఇన్ని అని చెప్పి పంచుకున్నట్టుగా ఉందని వారు విమర్శించారు. బాగా పనిచేసిన సీనియర్లను కాదని ఎంఈఓల ఒత్తిడికి లోనై మండలాలనుంచి జూనియర్లను ఎంపిక చేయడం జరిగింది. కొన్ని మండలాల ఎంఈఓలు సత్ ప్రవర్తన లేని వారిని కూడా ఎంపిక చేసినట్లు తెలిసింది. తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఉత్తమ ఉపాధ్యాయ సెలక్షన్ లిస్ట్ కూడా లేటుగా విడుదల చేయడం



అంతర్యం ఏమిటని పలువురు ఉపాధ్యాయులు సంఘాల నాయకులుఆరోపిస్తున్నారు.ఒక్కొక్క మండలంలో ఐదు మంది నుంచి ఆరు మంది చొప్పున ఉత్తమ ఉపాధ్యాయు లను ఎంపిక చేయగా కొత్తగా ఏర్పడిన మండలంలో కేవలము ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఈ మండలంలో ఎక్కువమంది ఉపాధ్యాయులు లేరా అని పలువురు సంఘాల నాయకులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. కొంతమంది ఉపాధ్యాయులపై కేసులు నమోదై సంఘటనలుఉన్న వారిని కూడా వారిని కూడా ఉత్తమ ఉపాధ్యాయులను ఏ విధంగాఎంపిక చేశారని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుసగుసలాడుతు న్నారు. కొంతమంది ఉపాధ్యాయులు గతంలో కూడా అవార్డులను తీసుకున్నారని,ఎంఈఓలు ఒకే యూనియన్ కు కొమ్ముకాస్తున్నారని తెలుస్తుంది.ఏది ఏమైనప్పటికీ ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో మాత్రం సరైన పద్ధతులు జరగలేదని తెలుస్తుంది.















# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు



**మక్తల్, సెప్టెంబర్ 07 (జనంసాక్షి)**

పట్టణ కేంద్రంలో వివిధ కాలనీలలో వెలసిన గణనాథులు 11 రోజులు పూజలు అందుకుని ఆదివారం గంగమ్మ ఒడికి చేరాయి. పట్టణ కేంద్రం లోని ఆజాద్ నగర్ చౌక్ లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణపతి మండప నిర్వహకులకు బహుమతులను అందజేశారు. గణనాధుని మం డప నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి డాన్సులు కోలాటాలతో అందరికీ దేవుడు ఒకటేనని మతసామరస్యంగా పట్టణ కేంద్రంలోని ట్యాంక్ బండ్ పెద్ద చెరువులో గణనాథులని మండప నిర్వాహకులు అధికారులు నిమజ్జనం చేశారు. పోలీస్ శాఖ వారు ఏలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







**ఆజాద్ నగర్ చౌరస్తాలో**

మక్తల్ పట్టణంలో వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ నగర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ దళ్ ఆధ్వర్యంలో స్వాగత వేదికను ఏర్పాటు చేశారు. స్థానిక రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలితా శ్రీహరి ఆజాద్ నగర్ లో ఏర్పాటు చేసిన స్వాగత వేదిక దగ్గరకు చేరుకొని గణేష్ ఉత్సవాలు ప్రారంభించిన మహనీయుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆజాద్ నగర్ చౌరస్తా కు చేరుకున్న ఉమామహేశ్వర ఆలయం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడు నిమజ్జనానికి తరలిస్తున్న వినాయక స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మెమొంటోను అందజేశారు. పట్టణంలోని వివిధ మండపాల నుండి బయలుదేరి ఆజాద్ నగర్ చౌరస్తాకు చేరుకున్న గణేష్ రథాలకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి వినాయక స్వామివారికి పూజలు గావించి ప్రతి ఉత్సవ కమిటీకి విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మెమొం టోలను అందజేశారు. అనంతరం బి.కే.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సంగంబండ గవినోల్ల బాలకృష్ణారెడ్డి అన్ని ఉత్సవ కమిటీలకు, భక్తులకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల ప్రముఖులు, విశ్వ హిందు పరిషత్, బజరంగదళ్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, వివిధ ధార్మిక సంస్థల సభ్యులు, భజన మండలిల సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**గణపతి నిమజ్జన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్**

**ఖిల్లా ఘనాపురం , సెప్టంబర్ 7 (జనం సాక్షి) :**

మండల కేంద్రంలోని వివిధ కాలానిలా మండపాల నుండి నిమజ్జన వెళ్తున్న గణపతిని దర్శించుకొని రాబోవు రోజుల్లో గ్రామంలో అన్ని మంచి శకునాలే జరగాలని ప్రజలందరూ అరు ఆరోగ్యాల సుఖసంతోషాలతో ఉండాలని కోరమని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగారం ప్రకాష్ తెలిపారు ఆయన వెంట మ్యాతరి రాములు తదితరులు పాల్గొన్నారు.

**గణనాథునికి ఘన వీడ్కోలు**

**– హోరెత్తిన గణపతి బప్పా మోరియా నినాదాలు**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 07 (జనం సాక్షి)**

పోతిరెడ్డిపల్లి శిల్పా వెంచర్ సంజీవిని హనుమాన్ మందిరం ఆవరణలో 11 రోజులపాటు పూజలం దుకున్న గణనాథునికి శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. గణనాథుని ఊరేగింపులో యువత కోలాహలంగా నృత్యాలు చేశారు. మహిళలు కోలాటాలు ఆడారు. చిన్నారులు కోరింతలు కొట్టారు. భారీ శబ్దాల్తో కూడిన డిజెలు, అట్టహాసంగా వాయిద్యాలు, నృత్యాల్తో ఈ శోభాయాత్రలు సాగాయి. ఈ ఊరేగింపుల్లో యువకుల వేషధారణలతో ఊరేగింపును రక్తికట్టించారు. కాలనీ అధ్యక్షునితోపాటు అందరూ, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి వీడ్కోలు పలికారు.

# ఉపాధ్యాయుడు వెంకటయ్య స్మారక స్తూప ఆవిష్కరణ

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :**

ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మహమ్మదాబాద్ మండలం గాధిర్యాల్ గ్రామంలో మాజీ ఉపాధ్యాయుడు కొండముల్లా వెంకటయ్య స్మారక స్తూపాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం,సామాజిక న్యాయం,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు.ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరిస్తూ ముందుకు సాగితేనే సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఉపాధ్యాయుడు వెంకటయ్య జీవితాంతం అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ పేదల కోసం, బలహీన వర్గాల కోసం సేవలందించారని ఆయన కొనియాడారు. “ఈనాడు ఆయన మనలో లేకపోవడం బాధాకరం. కానీ ఆయన కలలు కనిన సమాజ నిర్మాణం కోసం మనం అందరం కలిసికట్టుగా కృషి చేయాలి”అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇకపై పరిగి నియోజకవర్గ కేంద్రంలోనే వెంకటయ్య స్మారక స్తూపం ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా వెంకటయ్య పేరుతో మీనా ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కేఎం నారాయణ,జితేందర్ రెడ్డి,న్యాయవాది ఇ రాములు,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యానాయక్,ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డిమాజీ ఉప సర్పంచ్ బి రామకృష్ణ.అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, ఎరన్‌పల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, పలు యువజన సంఘాల ప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 7 (జనంసాక్షి)**
ముదిరాజ్‌లో సమస్యలు తప్పకుండా ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ముదిరాజ్‌లకు బిసి డి నుంచి బిసిఎ లోకి మార్చాలని స్థానిక అంబె ద్కర్ కళాభవన్‌లో తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ముదిరాజ్ రిజర్వేషన్ సమస్యను గత ప్రభుత్వం పట్టించుకోకుండా విస్మరించిందన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నారాయణ పేట వేదిక గా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముదిరాజ్‌లను బిసిడి నుంచి బిసి ఎ లోకి మార్చుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కావున మీ సమస్య వీలైనంత త్వరగా సాకారం అవుతుందని చెప్పారు. మన ముదిరాజ్ బిడ్డ వాకిటి శ్రీహరి గారు ఇప్పుడు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. చర్చించి సూచనలు సలహాలు తీసుకొని ముందుకు పోతామన్నారు. మీ సమస్యలను పరిష్కరిం చేందుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ను, ఎమ్మెల్యేలను కలుపుకొనిపోయి వీలైనంత త్వరగా పరిష్కారించేందుకు నా బాధ్యత గా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

చిన్నా రుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బోర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దోరెపల్లి లక్ష్మి రవీందర్, మైత్రి యాదయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గోనెల శ్రీను, ముదిరాజ్ సంఘం పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత, నాయకులు ఎన్ శ్రీనివాసులు, వెంక టయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బెల్లం టి హెూటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 7 జనంసాక్షి**
వనపర్తి పట్టణంలో 19వ వార్డు గాంధీనగర్‌కు చెందిన మండ్ల లోకేష్ ఆహ్వాన మేరకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పట్టణంలోని ఎస్టీ తామస్ హైస్కూల్ ముందు ఏర్పాటుచేసిన బెల్లం టీ హెూటల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లి ఆర్థికంగా బలోపేతం కావాలని అంటే పట్టు దలతో సాధిస్తే ఆర్థికంగా ఎదగడానికి యువత అన్ని రంగాల్లో ముందుకు వెళ్లి మంచి విజయాలు సాధిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చా రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లు బి కృష్ణ, పాకనాటి కృష్ణ, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే అఖిలపక్ష పార్టీల సమావేశం

**అమరచింత సెప్టెంబర్ 7 జనం సాక్షి**
ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్ట్‌లపై సోమవారం అఖిలపక్ష పార్టీల సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయము 11 గంటలకు జరిగే అఖిలపక్ష పార్టీల సమావేశంలో ఆయా పార్టీల అధ్యక్షు లకు సమావేశానికి హాజరుకావాలని ఆయన తెలిపారు

# పాలమూరు జిల్లాకి పండుగ సాయన్న పేరు పెట్టాలి

**- ముదిరాజ్ యువజన మండల అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్**

**వెల్దండ సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :**

మహబూబ్ నగర్ జిల్లాకి తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న పేరు పెట్టాలని వెల్దండ ముదిరాజ్ యువజన మండల అధ్యక్షులు బొక్కల శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతి,వర్ధంతిలను అధికారికంగా నిర్వహించాలని అన్నారు. ట్యాంక్ బండ్‌పై 100 అడుగుల పండుగ సాయన్న విగ్రహాన్ని స్థాపించాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 200 వందల ఏళ్లకు ముందే బహుజనుల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల కోసం పోరాటం చేసిన పండుగ సాయన్న జయంతి, వర్ధంతిని అధికా రికంగా నిర్వహించి ఆయనకు ఘన నివాళిని అర్పించాలని, పండుగ సాయన్న లాంటి గొప్ప వీరుల జీవిత చరిత్రను, వారి త్యాగాలను భవిష్యత్ తరాలకు పాఠ్యపుస్తకాలల్లో అందించాలని కోరారు.

# మత సామరస్యానికి ప్రతీక అచ్చంపేట

**నిర్వాహకులకు అభినందనలు తెలిపిన డి.ఎస్.పి పల్లె శ్రీనివాసులు**

**అచ్చంపేట సెప్టెంబర్ 7 జనం సాక్షి:**

అచ్చంపేట నియోజకవర్గం ఎల్లప్పుడూ మత సామరస్యానికి ఆదర్శంగా నిలుస్తోందని అచ్చంపేట డిఎస్పీ పల్లె శ్రీనివాసులు అన్నారు. ఇటీవల గణేష్ నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ వేడుకలను నిర్వాహకులు శాంతియుతంగా, సఖ్యతతో నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పరస్పర సహకారంతో సమన్వయంగా ముందుకు సాగిన ఇరు వర్గాల నిర్వాహకులు అందరికీ ఆదర్శప్రాయమని డిఎస్పీ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగితే మత సామరస్యానికి అచ్చంపేట ప్రతీకగా నిలుస్తుందని. అచ్చంపేట డివిజన్ పోలీసుల తరఫున నిర్వాహకులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను అని డిఎస్పీ పల్లె శ్రీనివాసులు అన్నారు.

# మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతలకు అనుమతులు ఇప్పించాలి

**- జల సాధన సమితి**



**మక్తల్, సెప్టెంబర్ 07 (జనంసాక్షి)**
నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు, త్రాగునీరు అందించే మక్తల్ – నారాయణ పేట – కొడంగల్ ఎత్తిపోతల పథకం కు అన్ని రకాల అనుమతులు ఇప్పించుటకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృషి చేయాలని జల సాధన సమితి కో కన్వీనర్ హెచ్.నర్సింహా విజ్ఞప్తి చేశారు. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ లో వేసిన కేసు ను వెంటనే విచారణ చేపించి అనుమతులు ఇప్పించుటకు పాలమూరు ఎంపీ డి కె అరుణ కేంద్ర జల శక్తి మంత్రి తో మాట్లాడా లని కోరారు. ముఖ్యమంత్రి, మంత్రి, ఎమ్మెల్యే ఈ ఎత్తిపోతలపై ప్రత్యేక దృష్టి పెట్టి కాలయాపన చేయకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు చిన్న నర్సిములు, కుర్మప్ప, కిష్టప్ప, మహేష్, గోవింద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్-ఉన్-నబి ర్యాలీ ప్రశాంతంగా జరుపుకోవాలి

**- ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లాలో మిలాద్–ఉన్–నబి పండగ ర్యాలీనీ ప్రశాంతంగా, శాంతియుతంగా జరుపుకో వాలని జిల్లా ఎస్పి.యోగేష్ గౌతం ఒక ప్రకటన లో కోరారు. ముస్లిం కమిటీ సభ్యులు మిలాద్ ఉన్ నబి ర్యాలీని శాంతియుతంగా, సామరస్యంగా నిర్వహించు కోవాలని అందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయ డం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయడం, పోలీస్ పికెట్స్ ఏర్పాటు, ప్రధాన చౌరస్తాలలో బందో బస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అందరూ శాంతియుతంగా కులమతాలకతీతంగా పండుగ ర్యాలీని నిర్వహించుకో వాలని సూచించారు. సోషల్ మీడియా వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్‌లలో అనుచిత పోస్టులు పెట్టరాదని ఇతర మతస్తులను కించ పరిచే విధంగా పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. సోషల్ మీడియాపై, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా పోస్టులు చేస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని ఎస్పీ తెలిపారు.

# ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్7(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ ప్రజల ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే ఫిజియోథెరపీ చికిత్స పై ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఫిజియోథెరపీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా సుమంత్, చంద్రపాల్ రెడ్డి చెప్పారు. ర్యాలీ సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు పాత కలెక్టర్ భవనం నుండి ప్రారంభమవుతుందని చికిత్స అవగాహన కొరకు ప్రజలందరూ ర్యాలీలో పాల్గొనాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యశాఖాధికారులు, పుర ప్రముఖులు, వివిధ అసోసియేషన్ సభ్యులు అందరూ హాజరవుతారని చెప్పారు.

# గణనాథుని లడ్డుకు అపూర్వ రికార్డు ధర

**- కైవసం చేసుకున్న గడ్డమీద నరేష్**

**- 59100/-రూ పలికిన ఎస్ ఎస్ వి యూత్ అసోసియేషన్ గణపతి లడ్డు**

**కృష్ణ, సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** మండలం గుడేబల్లూర్ గ్రామం గురంపాగు ఏరియాలో శనివారం గణపతి ఎస్ ఎస్ వి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన గణపతికి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రధాన అర్చకులైన లక్ష్మణరావు గణనాథునికి ప్రత్యేక పూజలు వేదమంత్రాక్షలతో, కాయ, కూర్పురా, హరతులు వెలిగించి పూజలు నిర్వహించారు. భక్తులంధరికి తీర్థప్రసాదాలు స్వీకరించారు, గ్రామ ప్రజలకు, భక్తులకు నిర్వాహకులు అన్నదాన ప్రసాదం వితరణ ఘనంగా చేశారు. అనంతరం గణనాథుని లడ్డుకు అపూర్వ రికార్డు ధర లభించింది. శనివారం రాత్రి ఎస్ఎస్వి యూత్ ఆధ్వర్యంలో పవిత్రమైన లడ్డును వేలం పాటలో ప్రసాదాన్ని కొనడానికి భక్తులు పోటీపడ్డారు. గడ్డమీద నరేష 59,100/- రూ లడ్డుని కైవసం చేసుకున్నారు. చెట్టే తిమ్మప్ప శాలువా, పూలు హారం,పండ్లు 8,100/- రూ దక్కించుకున్నారు. చెట్టే బసవరాజు మెకానిక్ టెంకాయలు,రవికను 51,000/- రూపాయలకు దక్కించుకున్నారు. వేలం పాడిన వారిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఎస్ఎస్వి యూత్ అసోసియేషన్ సభ్యులు, ముస్క కృష్ణమూర్తి, జల్ల తిప్పయ్య, కనకప్ప, పీయాలప్ప, జల్ల పెద్ద తిప్పయ్య,బి తాయప్ప, చెట్టే వెంకటేష్, చట్టె బసవరాజు, జల్ల బాలురాజ్, పల్లె భీమప్ప, గుంజుర్ రమేష్, టి మారెప్ప, చెట్టే తిమ్మప్ప బుగ్గప్ప, లోట్టి వెంకట రాములు, కే నరేష్, బి నాగరాజు, కే శివరాజ్, మహిళలు యువకులు తదితరులు, పాల్గొన్నారు.



## ధైర్యంగా ఉండండి అండగా ఉంటా

- జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నాగేశ్వరరావుకు గాయాలు



**చేర్యాల సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :**
బీఆర్ఎస్ పార్టీ చేర్యాల పట్టణ అధ్యక్షులు ముస్త్యాల నాగేశ్వరరావు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం చరవాణి ద్వారా పరామర్శించి అధైర్య పడవద్దు అని ధైర్యంగా ఉండాలని, మెరుగైన వైద్యం కోసం అన్ని విధాల ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తానని భరోసా కల్పించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మంగోలు చంటి, ప్రముఖ వ్యాపారవేత్త చేతిరెడ్డి సందీప్ రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

## కొండాపూర్ ఎంపీడీవోగా వేణుగోపాల్



**సంగారెడ్డి, సెప్టెంబర్ 07 (జనం సాక్షి) :** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం ఎంపీడీవోగా కే. వేణుగోపాల్ నియమితులయ్యారు. ఇంతకు ముందు కంది మండల సూపరిడెంట్‌గా విధులు నిర్వహించిన వేణుగోపాల్ ప్రమోషన్‌పై కొండాపూర్ ఎంపీడీవోగా విధులు నిర్వహించనున్నారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవోగా నియమిస్తూ నియామాక పత్రం అందజేశారు.

## కొత్త రేషన్ కార్డులు పంపిణీ




**నిజాంపేట్ సెప్టెంబర్ 7 (జనం సాక్షి)**
నిజాంపేట్ మండలంలోని బాచేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డులను మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పంచాయతీ పరిధిలో 113 లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్, సుదర్శన్ ,నర్సింలు, పుట్టి సంగయ్య, జనార్ధన్, సాయిలు, పోచయ్య పాల్గొన్నారు.

## చాముండేశ్వరి ఆలయం మూసివేత

**చిలప్ చేడ్, 07సెప్టెంబర్ జనంసాక్షి :**
మండలంలోని చిట్కుల్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ చాముండేశ్వరి మాత అమ్మవారి ఆలయన్ని మూసి వేశారు. ఆదివారం నాడు సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున మధ్యాహ్నం 12 గంటలకు చాముండేశ్వరి అమ్మవారి ఆలయాన్ని మూసివేయడం జరిగిందని తిరిగి సోమవారం ఉదయం భక్తులకు పూజలు అందిస్తామని అర్చకులు తెలియజేశారు.



# విశ్రాంత ఉద్యోగుల సంఘం చేర్యాల మండల కమిటీ ఎన్నిక



**చేర్యాల సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మండల కమిటీ సర్వసభ్య సమావేశానికి కరెడ్ల రఘుపతి రెడ్డి అధ్యక్షత నిర్వహించారు. 2025 నుంచి 2028 వరకు ఉండబడే కమిటీ ఎన్నికలకు జిల్లా శాఖ అధ్యక్షులు, ఎన్నికల పరిశీలకులు అమ్మన చంద్రారెడ్డి, జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి, ఎన్నికల అధికారి రాగుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మంద మల్లారెడ్డి, మండల కార్యవర్గం, పండుగ శాఖలోని పెన్షనర్స్ పాల్గొన్నారు. మండల అధ్యక్షులుగా కరెడ్ల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గందె నర్సింహులు, ఆర్థిక కార్యదర్శిగా బైరిశెట్టి సుధాకర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా టీవీ నారాయణ, ఉపాధ్యక్షులుగా పోలోజు వెంకటాద్రి, ఉపాధ్యక్షురాలిగా వీరబత్తిని యశోద, జాయింట్ సెక్రటరీగా గొట్టం కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యెనమల్ల సుదర్శనం, పబ్లిసిటీ సెక్రటరీగా పిల్లి చంద్రంలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ప్రకటించారు. ఈ ఎన్నికల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఈహెచ్‌ఎస్ పథకాన్ని వెంటనే అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న డీఏ లను విడుదల చేయాలని, పీఆర్సీ నివేదిక తెప్పించి అమలు పరచాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పలు సమస్యలపై తీర్మానం చేశారు.

## ఉత్తమ సేవలకు.. ప్రతిభా పురస్కారం

**జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా దీప్తి**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 07 (జనం సాక్షి)**
తరగతి గదిలోనే భావితరాల భవిష్యత్తు రూపుదిద్దుకుంటుంది.. ప్రతి విద్యార్థి జీవితాన్ని.. మార్చే శక్తి ఉపాధ్యాయుడికే ఉంటుంది.. పాలించే నాయకుడిని తయారు చేయాలన్నా.. వినూత్న ఆలోచనలతో దూసుకెళ్లే శాస్త్రవేత్తలను తట్టి లేపాలన్నా.. ఉపాధ్యాయుడికే సాధ్యపడుతుంది... విద్య అనే వృక్షానికి జీవంపోస్తూ ఎందరో మహోన్నత వ్యక్తులను దేశానికి అందిస్తున్నరు ఉపాధ్యాయులు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని మండల ప్రజా పరిషత్( బాలికల) పాఠశాలలో పనిచేస్తున్న సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు పల్గటి దీప్తి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి , జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శాలువా, మెమొంటో ప్రశంసా పత్రంతో సన్మానం పొందారు. గతంలో రాయికోడు మండలంలోని కన్ జమాల్పూర్ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా , అలాగే %ఖూా%- సదాశివపేట మండలంలోని రేజింతల్ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేసిన రోజుల్లో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సత్కారం పొందారు. శనివారం జరిగిన గురుపూజోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో



ఉత్తమ ఉపాధ్యాయురాలిగా దీప్తి సన్మానం పొందారు.

**బాధ్యత పెరిగింది : ఉపాధ్యాయురాలు పల్గటి దీప్తి**
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉంది. తరగతి గదిలో బోధనలు విద్యార్థులను ఆకట్టుకునేలా మెలకువలు పాటించడం ఉపాధ్యాయుల బాధ్యత. విద్యార్థులకు బోధనోపకరణలతో బోధన చేస్తే విద్యాభివృద్ధి జరుగుతుంది. ఉపాధ్యాయులు నిరం తర విద్యార్థిగా ఉండి కొత్త విషయాలను తెలుసుకుంటూ ఉండాలి. అలాంటి పద్ధతిలో విద్యార్థులకు బోధన కొనసాగిస్తున్నాం.

## ఉత్తమ ఉపాధ్యాయులకు నేడు ఘన సన్మానం

- మండల విద్యాధికారి మారుతి రాథోడ్

**న్యాల్ కల్, సెప్టెంబర్ 07, (జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి దీర్ఘకాలికంగా సేవలందించడం, మెరుగైన సౌకర్యాలు కల్పిం చడం, ప్రభుత్వ పథకాలను అమలు చేయడం, విద్యార్థుల సంఖ్య పెంచడం, తదితర అంశాలలో మెరుగైన సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయు లకు ఘన సన్మానం చేయనున్నట్లు మండల విద్యా ధికారి మారుతి రాథోడ్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో మధ్యాహ్నం ఒంటి గంటకు కార్యక్రమం జరగనుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశం మేరకు.."ఎంపిక కమిటీ సభ్యులు" ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయ డం జరిగిందన్నారు. మండలంలో 87 గురు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు, 114 ఎస్‌జీటీ ఉపాధ్యాయులు, మరో ఇద్దరు ప్రధానోపాధ్యా యులు వివిధ పాఠశాలల్లో విద్య నభ్యసించగా.. అందున.. 22 మంది ఉపాధ్యాయులను గుర్తించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. 2025 – 26 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఉపాధ్యాయ లుగా



ఎంపికైన ఉపాధ్యాయులను స్థానిక తహసి ల్దార్ ప్రభు, ఎంపీడీఓ గూడెం శ్రీనివాస్, తదితరుల ఉన్నతాధికారుల సమక్షంలో సన్మానించి, పురస్కారాన్ని అందజేయనున్నట్లు ఎంఈఓ తెలిపారు.

## గణేష్ ఉత్సవాలు విజయవంతం పట్ల హర్షం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):** ప్రతిష్టాత్మకమైన నారాయణపేట గణేష్ ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు భీం చందర్ గౌడ్, కార్యదర్శి మిర్చి వెంకటయ్య ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 9 రోజులు వినాయకుడిని ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో స్తుతించి ప్రశాంతంగా నిమజ్జనం చేసిన అన్ని మంటపాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సారి అత్యంత ఘనంగా ఉత్సవాలు జరగడం విశేషమని అన్నారు.ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన పోలీసులకు బందోబస్తు కల్పించిన ఎస్పి.యోగేష్ గౌతం, డిఎస్పీ లింగయ్య, సి ఐ.శివశంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు కు,అన్ని సౌకర్యాలు కల్పించిన మున్సిపల్,విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆధైర్య పడొద్దు అండగాఉంటా

- ముచ్చర్ల జనార్దన్ రెడ్డి

**ఉర్కొండ సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** ఊరుకొండ మండల కేంద్రానికి చెందిన ధార నాగమణి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మరణించడం జరిగింది. బిజెపి నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపి తక్షణ ఆర్థిక సహాయం రూ.5000 బిజెపి నాయకుల ద్వారా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సందీప్ కుమార్, బండి మల్లేష్, పోలే ఆంజనేయులు(కిట్టు), కొమ్ము శ్రీనివాసులు, ఆకుల కుమార్, కొమ్ము శేఖర్ , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రజకుల దాడిపై గద్వాల్ ఎస్‌పి స్పందించాలి

### విజయ్ రజక సంఘం జిల్లా నాయకులు

**ఖిల్లా ఘనాపురం సెప్టంబర్ ,7 (జనం సాక్షి ) :**
జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం పాగుంట గ్రామ రజకులపై దాడి చేసిన గ్రామ పెత్తందారులపై తక్షణమే హత్యాయత్నం కేసు నమోదు చేయాలని రజక సంఘం జిల్లా నాయకులు విజయ్ ఆదివారం మండల కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. అనంతరం మాట్లాడుతూ గద్వాల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బాధితులు పెత్తందా రుల చేతిలో గాయపడిన రజకులు చికిత్స పొందుతున్నారని ఆగస్టు 31 న అర్ధరాత్రి 1: 30 గంటల సమయంలో పాగుంట గ్రామానికి చెందిన రమేష్,నతి రంగన్న, వీరేష్‌లు అదే గ్రామానికి చెందిన చాకలి దేవేంద్రప్ప ఇంటి పైకి మద్యం తాగి, ఖాళీ మద్యం సీసాలు విసిరేసారని చిన్న పాటి గొడవను మరుసటి రోజు ఉదయం పంచాయతీలో మాట్లాడదామని చాకలి దేవేంద్ర అతని కుమారుడు ప్రవీణ్ దాడి చేసిన వారిని పిలిపించారని పంచాయతీ పెద్దల దగ్గరకు వెళుతుంటే రమేష్, వీరేష్, నత్తి రంగస్వామి, బొండం వీరేష్, చిన్న వీరేష్ పెత్తందారులతో పాటు బోయలగూడెం గ్రామానికి చెందిన కొంతమంది పెత్తందారులను దాడి చేసిన వారు పిలిపించుకొని మూకుమ్మడిగా దేవేంద్రప్ప అతని కుమారుడు ప్రవీణ్ కుమార్‌పై దాడి చేసి తీవ్రగా గాయపరచడమే కాకుండా అడ్డువచ్చిన రజక మహిళలపై కూడా దాడి చేశారని అన్నారు. కులాన్ని దూశి స్తూ మా ఇంటి ముందు అడుక్కుతినే కుక్కలు మమ్మల్ని ప్రశ్నిస్తారా అం టూ పురుషుల బీజాలపై దాడి చేసి, మహిళలను సైతం అసభ్య పదజా లంతో దూషిస్తూ తీవ్రంగా గాయపరిచారని అన్నారు. చేసిన దాడిలో దేవేంద్రప్ప నడుములు వీరిగాయని,అతని కుమారుడు ప్రవీణ్‌కు తల పగిలి నాలుగు కుట్లు పడ్డాయని అన్నారు. సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న ఇప్పటివరకు దాడి చేసిన పేతందరులపై పోలీసులు కేసు నమోదు చెయ్యలేదు గద్వాల్ ఎస్ పి గారు చొరవ తికుకొని వెంటనే హత్యాయత్నం కింద కేసు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రధాని మోడీ చిత్ర పటానికి క్షీరాభిషేకం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వం పేదలు,మధ్య తరగతి ప్రజలు,రైతులకు మేలు చేసేవిధంగా జీఎస్టీ స్లాబులని మదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత,రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ పాల్గొని క్షీరాభిషేకం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం, జీఎస్టీ మండలి కమిటీ తీసుకువచ్చిన మదింపుతో దేశంలో పేదలు, మధ్య తరగ తి ప్రజలు,రైతులకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అట్టడుగు ప్రజలకు లాభం చేకూరుతుందని అంత్యోదయ పాలనకు పునాదులు పటిష్టం అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు సిద్ధి వెంకట్ రాములు, రఘు రామయ్య గౌడ్, రఘు వీర్ యాదవ్ ,నందు నామా జీ,మిర్చి వెంకటయ్య,కృష్ణ, పోషల్ వినోద్,శ్రీనివాస్ రెడ్డి, సత్య రఘు పాల్ ,రమేష్, విజయ్, సైదప్ప, చలపతి, కుర్వా శ్రీను,బాబు, మణి కంఠ,కిరణ,హాన్మతురావు,ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక చేయూతనిచ్చిన ద్యాప నిఖిల్ రెడ్డి

**ఉర్కొండ సెప్టెంబర్ 07, (జనం సాక్షి)**
మండలంలో ఈ గ్రామంలో ఆపద వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తల ద్వారా డిఎన్ఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకొని తనకు తోచినంత సహాయాన్ని అందించి ధైర్యాన్ని ఇస్తున్నారు ధ్యాప నిఖిల్ రెడ్డి. ఉర్కొండ మండల కేంద్రనికి చెందిన దారా నాగమణి, గుండ్లగుంటపల్లి కి చెందిన కప్పెర సోమలింగం, జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలే పద్మమ్మ, ఊరుకొండ పేట గ్రామపంచాయతీలోని ఠాగూర్ తండకు చెందిన రమావత్ జంకు అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు , డిఎన్ఆర్ యువసేన సభ్యుల ద్వారా తెలుసుకున్న మాదారం మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారికి తక్షణ ఆర్థిక సహాయం ప్రతి కుటుంబానికి రూ.5000 చొప్పున కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,డిఎన్ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మందులను అందుబాటులో ఉంచుకోవాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**పాపన్నపేట, సెప్టెంబర్ 7 (జనంసాక్షి) :**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అ శాఖ సిబ్బంది కీ సూచించారు. ఆదివారం పాపన్నపేట మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల్లో సమయపాలన పాటిం చాలన్నారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు.



## ముంగిలో..హెూరా హెూరీగా లడ్డు వేలం పాట

### - రూ.1.50 లక్షలతో 11 కేజీల లడ్డును దక్కించుకున్న యువ భక్తుడు



**న్యాల్ కల్, సెప్టెంబర్ 08, (జనం సాక్షి) :** మండలంలోని ముంగి గ్రామంలో శనివారం రాత్రి "లడ్డు వేలం పాట" హెూరా హెూరీగా సాగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో క్రాంతి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వాహక భక్తులు గణేష్ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. శనివారం చివరి రోజు నిమజ్జనోత్సవ వేడుకల్లో భాగంగా గణేష్ మండ పంలోని 5 కేజీలు గల లడ్డును వేలం పాట కొనసాగిం చారు. గ్రామానికి చెందిన పలువురు యువభక్తులు లడ్డును సొంతం చేసుకునేందుకు హెూరా హెూరీగా పోటీపడ్డారు. చివరకు గౌని నర్సింలు / ప్రశాంత్ ల మధ్య పోటీ కొనసాగింది. రూ:1.50 లక్షలతో భక్తుడు గౌని నర్సింలు మహా ప్రసా దాన్ని దక్కించుకున్నాడు. ప్రతి ఏటా గ్రామంలో గణేష్ ఉత్సవాలు, వేలం పాట హెూరా హెూరీగా సాగడం సర్వసాధారణం. ఉత్సవ నిర్వాహక భక్తులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రోహిత్ రెడ్డి, లక్ష్మారెడ్డి, గోపాల్ రెడ్డి, గోపాల్, శివరాజ్ స్వామి, సిద్ధారెడ్డి, జైపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పాల సయ్యాట.. అరుదైన దృశ్యం



**మానవపాడు, సెప్టెంబర్ 7 (జనం సాక్షి) :** మానవపాడు మండల పరిధిలోని చిన్న పోతులపాడులో ఆరుదైన సర్పలా సయ్యాట చూపారులను ఆకట్టుకుంది. గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎంగమ్మ గారి కృష్ణయ్య ఇంటి వెనుక ఆదివారం రాహు గ్రాస్త పున్నమి రోజున రెండు పాములు సయ్యాట లాడాయి. ఈ అరుదైన దృశ్యాన్ని చూసేందుకు చుట్టుపక్కల గ్రామ ప్రజలు, పిల్లలు గుమి కూడారు. పున్నమి రోజుల్లో పాములు ఇలా ప్రవర్తించడం సహజమేనని గ్రామ పెద్దలు చర్చించుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఖాజా ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ

**చేర్యాల సెప్టెంబర్ 07 (జనంసాక్షి) :**
చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుందారపు నవీన్ తండ్రి లక్ష్మణ్ (55) ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న స్థానిక వార్డు కాంటెస్టేడ్ కౌన్సిలర్ ఎండి. ఖాజా ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. 12వ వార్డులో నిరుపేదలు మరణిస్తే వారికి 50 కిలోల చొప్పున పంపిణీ చేస్తూ అండగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, కాంగ్రెస్ నాయకులు బుట్టి యాదగిరి, తాటిపాముల పర్శరాములు గౌడ్, నాగుల వెంకటేశం, తుమ్మలపల్లి శ్రీనివాస్, బీర్కూరు శ్రీనివాస్, ఇప్పకాయల రామచంద్రం, చెక్కిల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

